ప్రశ్నించడం కోసం...?

RNI NO. TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దిన పత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీవీ

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :119 సోమవారం ఫిబ్రవరి 23 2026, పేజీలు - 4 వేల : 2/-

epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA /ANDHRAPRADESH

## మొయినాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధికి కట్టుబడి పనిచేయాలి

- మంత్రి పొన్నం ప్రభాకర్
- ఎమ్మెల్యే కాలే యాదయ్య సమక్షంలో నూతన పాలకవర్గం మర్యాదపూర్వక భేటీ
- చైర్మన్ సోనియా దర్శన్, వైస్ చైర్మన్ రాజ్ ముదిరాజ్‌కు అభినందనలు
- ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించాలనే దిశానిర్దేశం









చేవెళ్ల, ఫిబ్రవరి 22 (మనప్రజాప్రతినిధి): మొయినాబాద్ మున్సిపాలిటీ నూతన పాలకవర్గం ఎమ్మెల్యే కాలే యాదయ్య ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌ను మర్యాదపూర్వకంగా కలిసింది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో మొయినాబాద్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడంతో నూతన పాలకవర్గానికి మంత్రి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ చైర్మన్ సోనియా దర్శన్, వైస్ చైర్మన్ రాజ్ ముదిరాజ్‌లను సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలు ఇచ్చిన ఆశీర్వాదంతో మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం గర్వకారణమని మంత్రి పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధులు పదవిని అధికారంగా కాకుండా బాధ్యతగా భావించాలని మంత్రి హితవు పలికారు. ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించడం ప్రథమ కర్తవ్యమని స్పష్టం చేశారు. మొయినాబాద్ మున్సిపాలిటీని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లేందుకు సమన్వయంతో పనిచేయాలని నూతన పాలకవర్గానికి మంత్రి దిశానిర్దేశం చేశారు.

## జనసేనలో భారీ చేరికలు

- ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుంచి పలువురు నాయకులు పార్టీ కండువాలు ధరింపు
- తెలంగాణ జనసేన ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ సమక్షంలో కార్యక్రమం
- పవన్ కళ్యాణ్ ఆశయాలతో ముందుకు సాగుతామని ప్రతిజ్ఞ



హైదరాబాద్, ఫిబ్రవరి 22 (మన ప్రజాప్రతినిధి): కూకట్పల్లి జనసేన పార్టీ కార్యాలయంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు ఘనంగా జనసేన పార్టీలో చేరారు. తెలంగాణ జనసేన పార్టీ ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ చేతుల మీదుగా గుండెల విజయకుమార్, కె. శ్రీను, ఏ. మహేష్, సి. నరేష్, ఎం. శ్రీనివాస్, వై. లక్ష్మి, వై. మల్లేష్, గుండెల పావని, ఆర్. ఆండాలు, బి. బాలమ్మ తదితరులు పార్టీ కండువాలు ధరించి సభ్యత్వం స్వీకరించారు. ఈ సందర్భంగా చేరికల నేతలు మాట్లాడుతూ జనసేన అధినేత, ఆంధ్ర రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాల పట్ల ఆకర్షితులై పార్టీలో చేరినట్లు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారం, పారదర్శక రాజకీయాల కోసం జనసేనతో కలిసి పనిచేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకురాలు మండపాక కావ్య, యువ నాయకుడు యడమ రాజేష్, నగర స్థానిక సంస్థల తాత్కాలిక కమిటీ సభ్యుడు మహేష్, రత్న సాయి తదితరులు పాల్గొన్నారు. జనసైనికుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది.

## కుమ్మెర ఘటనపై తీన్మార్ మల్లన్న ఆగ్రహం



- బాధిత కుటుంబానికి రూ.2 లక్షల ఆర్థిక సహాయం ప్రకటింపు
- ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు రాజీనామా చేయాలని డిమాండ్
- న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని హెచ్చరిక

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 22 (మన ప్రజాప్రతినిధి): నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో కుమ్మెర మల్లన్న స్వామి జాతర సందర్భంగా రజక సోదరులపై జరిగిన దాడిలో ఓ పసికందు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై అధికార పార్టీ నేతలు స్పందించకపోవడం, బాధిత కుటుంబానికి న్యాయం చేయడంలో విఫలమవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు ప్రజల ముందుకు వచ్చి సమాధానం చెప్పాలని, అవసరమైతే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల ప్రాణ భద్రతను కాపాడలేని నాయకత్వానికి పదవుల్లో ఉండే హక్కు లేదని ఘాటుగా వ్యాఖ్యానించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించిన తీన్మార్ మల్లన్న, పార్టీ తరఫున రూ.2 లక్షల ఆర్థిక సహాయం ప్రకటించారు. ఇది తక్షణ ఉపశమనం మాత్రమేనని, కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. చిన్నారి మృతితో ఏర్పడిన లోటు ఎప్పటికీ నిండదని, కానీ న్యాయం జరిగే వరకు పార్టీ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. బాధితులతో కలిసి పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన ఆయన, నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఎఫ్ఐఆర్ నమోదు విధానంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ డీఎస్పీతో వాగ్వాదం చోటు చేసుకుంది. పోలీసుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ స్టేషన్ ముందు ధర్నా చేపట్టారు. అనంతరం కాలినడకన కుమ్మెర గ్రామానికి వెళ్లి చిన్నారి సమాధి వద్ద నివాళులు అర్పించారు. నిందితులు తాళాలు వేసి పరారైనట్లు పేర్కొంటూ, ఎక్కడ ఉన్నా చట్టం ముందు నిలబెట్టే వరకు వెనక్కి తగ్గబోమని హెచ్చరించారు. కులం పేరుతో జరుగుతున్న దాడులు ఆగాలని, ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు, కార్యకర్తలు, బీసీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## వార్డుల్లో తిరగండి.. సమస్యలు తీర్చండి

- మంత్రి పొంగులేటి కౌన్సిలర్లకు గట్టి హెచ్చరిక
- వారానికి ఐదు రోజులు ప్రజల్లో ఉండాలనే ఆదేశం
- ఏదులాపురాన్ని రాష్ట్రంలోనే రోల్ మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని స్పష్టం
- నూతన చైర్‌పర్సన్ అనిత బాధ్యతల స్వీకారం



ఖమ్మం, ఫిబ్రవరి 22 (మనప్రజాప్రతినిధి): ఎన్నికల వరకే రాజకీయాలు పరిమితమని, గెలిచిన తర్వాత ప్రజాసేవే లక్ష్యంగా పని చేయాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి గారు స్పష్టం చేశారు. ఆదివారం పెద్దతండాలోని మున్సిపల్ కార్యాలయంలో ఏదులాపురం నూతన మున్సిపల్ చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత బాధ్యతల స్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి కౌన్సిలర్లకు కఠిన దిశానిర్దేశం చేశారు. ప్రతి కౌన్సిలర్ వారానికి ఐదు రోజులు, రోజుకు కనీసం రెండు గంటలు తమ వార్డుల్లో పర్యటించాలని ఆదేశించారు. కేవలం కుర్చీలకే పరిమితం కాకుండా ప్రజల మధ్య ఉండాలని సూచించారు. “ప్రతి పనికి నిధులు అవసరం లేదు. మీరు బాధ్యతగా తిరిగితేనే అధికారులు, సిబ్బంది పనితీరు మెరుగుపడుతుంది” అని వ్యాఖ్యానించారు. ఏదులాపురం మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతామని మంత్రి ప్రకటించారు. తాగునీటి సమస్యలు, మురికినీటి నిల్వ, నాలాల కబ్జాలు వంటి అంశాలపై యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పదిహేను రోజుల్లో మళ్లీ సమీక్ష నిర్వహిస్తానని, అప్పటికి ప్రతి వార్డు సమస్యపై కౌన్సిలర్లు పూర్తి అవగాహనతో ఉండాలని హెచ్చరించారు. అనంతరం సత్యనారాయణపురంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుడి గృహ ప్రవేశ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## రామచందర్ రావు అరెస్ట్ అప్రజాస్వామికం ఈటెల రాజేందర్

- సంఘీభావం తెలపడం నేరమా? అని ప్రశ్న
- హౌస్ అరెస్టులపై తీవ్ర ఖండన
- ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీస్తున్నారని ఆరోపణ

హైదరాబాద్, ఫిబ్రవరి 22 (మనప్రజాప్రతినిధి): కామారెడ్డికి వెళ్తున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచందర్ రావును అరెస్ట్ చేయడం అప్రజాస్వామిక చర్య అని ఎంపీ ఈటెల రాజేందర్ మండిపడ్డారు. సొంత పార్టీ ఎమ్మెల్యేకు సంఘీభావం తెలపడానికి వెళ్లడమే నేరమా అని ప్రశ్నించారు. హౌస్ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. గతంలో ఇలాంటి చర్యలతో ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసిన పాలనను ప్రజలు ఎలా తిప్పికొట్టారో గుర్తుచేశారు. అదే విధానాలను ఇప్పుడు ప్రభుత్వం





అనుసరిస్తోందని విమర్శించారు. అధికార పార్టీ నేతలు గుండాయిజానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన ప్రభుత్వమే దాడులను ప్రోత్సహిస్తోందని అన్నారు. సంఘీభావం తెలిపేందుకు వెళ్తున్న బీజేపీ ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, నాయకులను హౌస్ అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని పేర్కొన్నారు. ప్రజలు తగిన సమయంలో తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ప్రభుత్వం తన చర్యలపై పునరాలోచించాలని ఈటెల రాజేందర్ సూచించారు.



## తెలంగాణ ప్రభుత్వంలో రజకులు ఇలాంటి అనాగరికంలో జీవిస్తున్నారా... అంబేద్కర్ విగ్రహం కళ్ళకు గంటలతో వినూత్న నిరసన



గరిడేపల్లి నాగర్ కర్నూల్ జిల్లా కొమ్మెర శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా దాడి చేసి రెండు నెలల బాలిక ను బలి తీసుకున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రజక సంక్షేమ సంఘం రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యులు చిలకరాజు శ్రీను రజక సంక్షేమ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు పగిళ్ల హుస్సేన్ అంబేద్కర్ విగ్రహం ముందు కళ్లకు గంతలతో రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరారు. ఘటనకు పాల్పడిన నిందితులపై హత్య కేసు నమోదు చేసి తక్షణమే అరెస్టు చేయాలని చేయాలని రజక కుటుంబం పై దాడి చేసి రెండు నెలల చిన్నారిని బలిగొన్న ఉపేందర్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి ఉంధ్యాల శ్రీనివాసరెడ్డి తుకారాం రెడ్డి సతీష్ రెడ్డి లను కఠినంగా శిక్షించాలని, రజక కులానికి చెందిన చంద్రకళ కుటుంబం శ్రీ మల్లికార్జున స్వామి దర్శనం చేసుకుని వెళ్ళగా దర్శనం చేసుకోకుండా నిర్వాహకులు చంద్రకళ కుటుంబాన్ని అడ్డుకోగా ఎందుకు అడ్డుకుంటున్నారని అడిగినచంద్రకళ కుటుంబాన్ని బూతులు తిడుతూ దుర్భాషలాడుతూ అతి కిరాతకంగా క్రూరగా కొట్టి చిన్నారిని కాలుతో తన్నిన దుర్మార్గులను సాంఘిక బహిష్కరణ చేయాలని వారు కోరారు నిందితులపై కేసు నమోదు చేయకుండా పక్షపాత ధోరణి అవలంబిస్తున్న అక్కడి పోలీసు అధికారులను శాశ్వతంగా విధుల నుంచి తొలగించాలని, ముఖ్యంగా అక్కడి సీఐ ను స్థానిక విలేకరులు ఫోన్లో సంప్రదించగా బాధితుల పక్షాన మాట్లాడుకుండా, తలకు దెబ్బ తగిలిందని నిందితుల పక్షాన మాట్లాడిన సీఐ పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం జిల్లా నాయకులు కొమ్రరాజు వెంకట్, రెడ్డిపల్లి వినయ్, ఎడవెల్లి హుస్సేన్, కుమ్మరి కుంట్ల సైదులు, చిక్కుల వెంకన్న, ఎడవెల్లి రామకృష్ణ, సుశాంత్, వీరస్వామి పిచ్చయ్య, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

## మనం ఆటవిక సమాజంలో జీవిస్తున్నామా.... ముఖ్యమంత్రి గారూ....తగు రీతిలో స్పందించండి



అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసిన రజక సంక్షేమ సంఘం రాష్ట్ర పోలిటి బ్యూరో సభ్యులు చిలకరాజు శ్రీను

నేరేడుచర్ల :( మన ప్రజా ప్రతినిధి దినపత్రిక) నాగర్ కర్నూల్ జిల్లా కొమ్మెర శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా దాడి చేసి రెండు నెలల బాలిక ను బలి తీసుకున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రజక సంక్షేమ సంఘం రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యులు చిలకరాజు శ్రీను రజక సంక్షేమ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు పగిళ్ల హుస్సేన్ రజక సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా నాయకుడు కొమ్రరాజు వెంకట్ రెడ్డిపల్లి వినయ్ రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరారు. ఘటనకు పాల్పడిన నిందితులపై హత్య కేసు నమోదు చేసి తక్షణమే అరెస్టు చేయాలని చేయాలని రజక కుటుంబం పై దాడి చేసి రెండు నెలల చిన్నారిని బలిగొన్న ఉపేందర్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి ఉంధ్యాల శ్రీనివాసరెడ్డి తుకారాం రెడ్డి సతీష్ రెడ్డి లను కఠినంగా శిక్షించాలని, రజక కులానికి చెందిన చంద్రకళ కుటుంబం శ్రీ మల్లికార్జున స్వామి దర్శనం చేసుకుని వెళ్ళగా దర్శనం చేసుకోకుండా నిర్వాహకులు చంద్రకళ కుటుంబాన్ని అడ్డుకోగా ఎందుకు అడ్డుకుంటున్నారని అడిగినచంద్రకళ కుటుంబాన్ని బూతులు తిడుతూ దుర్భాషలాడుతూ అతి కిరాతకంగా క్రూరగా కొట్టి చిన్నారిని కాలుతో తన్నిన దుర్మార్గులను సాంఘిక బహిష్కరణ చేయాలని వారు కోరారు నిందితులపై కేసు నమోదు చేయకుండా పక్షపాత ధోరణి అవలంబిస్తున్న అక్కడి పోలీసు అధికారులను శాశ్వతంగా విధుల నుంచి తొలగించాలని, ముఖ్యంగా అక్కడి సీఐ ను స్థానిక విలేకరులు ఫోన్లో సంప్రదించగా బాధితుల పక్షాన మాట్లాడుకుండా, తలకు దెబ్బ తగిలిందని నిందితుల పక్షాన మాట్లాడిన సీఐ పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు

## బిజెపి రాష్ట్ర అధ్యక్షులను నిర్బంధించడం సమంజసం కాదు బిజెపి మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్



మన ప్రజాప్రతినిధి/మనకొండూరు తేదీ 22 ఫిబ్రవరి :ఇల్లంతకుంట మండల కేంద్రంలో బిజెపి పార్టీ ఆఫీసులో బిజెపి మండల అధ్యక్షుడు భూమల్ల అనిల్ కుమార్ మాట్లాడుతూ శనివారం రోజున జరిగిన కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే తాటిపల్లి వెంకటరమణారెడ్డి పై కాంగ్రెస్ గుండాల దాడికి, సంబంధించి సంఘీభావం తెలపడానికి సిద్ధమైన రాష్ట్ర అధ్యక్షులు నరపరాజు రామచంద్ర రావు ను హౌస్ అరెస్ట్ చేయడాన్ని ఖండించారు. కాటిపల్లి వెంకటరమణారెడ్డి కి సంఘీభావం తెలుపడానికి వెళుతున్న ఎమ్మెల్సీ అంజిరెడ్డి , ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి ని, బిజెపి ప్రజా ప్రతినిధులను పోలీసులు అడ్డగించి నిజాంబాద్ బయట నుంచి వెనక్కి పంపించడం జరిగింది అన్నారు. బిజెపి ఎమ్మెల్యే లను ఎంపీలను హౌస్ అరెస్ట్ చేసినంత మాత్రాన మీరు అనుకున్న లక్ష్యం నెరవేరుతుంది అనుకోవడం మీ భ్రమ అని అన్నారు. అక్కడ మీరు చేసిన దాడి ప్రజలందరూ గమనిస్తున్నారని,రాబోయే కాలంలో,రానున్న ఎన్నికల్లో ఇందుకు దీటుగా ప్రజలు మీకు సమాధానం చెప్పే రోజులు ముందు ఉన్నాయన్నారు. ఇవాళ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చూస్తే తల తోక రెండు లేవు అని అన్నారు. ముఖ్యమంత్రి ,హోం శాఖ,ఇతర శాఖలు కూడా ఆయనే వ్యవహరించడం చూసి జనాలు నవ్వుకుంటున్నారని అన్నారు. హోమ్ మినిస్ట్రీ ఇవ్వడానికి తన క్యాబినెట్లో ఒక వ్యక్తి కూడా దొరకడం లేదని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మేకల మల్లేశం, ముత్తక్క, లొంకోజు చంద్రం, పినికాశి అనిల్, తుమ్మనపల్లి కమలాకర్ రావు,పిల్లి గోపాల్, కూనబోయిన పరశురాం, మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాలువ శుభ్రపరిచే పనులు ప్రారంభం రైతులకు త్వరలోనే నీటి సరఫరా



(మన ప్రజా ప్రతినిధి ఫిబ్రవరి 22 ):సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండలం పరిధిలోని ఉప్పరపల్లి బ్రాంచ్ కెనాల్ డిస్ట్రిబ్యూటర్ టు ఆర్ బంధారం నుండి సూరంపల్లి పెద్దచెరువు వరకు ఉన్న కాలువలో కూడికపోయిన మట్టి మరియు తుంగను తొలగించే పనులను అధికారులు ప్రారంభించారు. కొన్ని ప్రాంతాల్లో ఆగిపోయిన పనులను మళ్లీ ప్రారంభించి వేగంగా కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా డి. ఈ. బుచ్చయ్య మాట్లాడుతూ, కాలువను పూర్తిగా శుభ్రపరిచి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నీరు అందేలా త్వరితగతిన పనులు పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంగాధరి స్వప్న స్వామి, ఉపసర్పంచ్ తాటి సాయి, వార్డు సభ్యులు దోమల ప్రమీల సాయిలు, బొల్లం రాజేష్, ముత్యాల నరసవ్వ .సత్తయ్య, మాజీ ఉపసర్పంచ్ కేసొల యాదయ్య, సోమన్న గారి లక్ష్మయ్య. పెద్దల కొమురయ్య, కడారి శంకర్, పుల్ల ఐలయ్య పయ్యావుల నాగరాజ్, సైట్ ఇంజనీర్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## రజకులపై దాడి అమానుషం బీఎస్పీ నేత టప్ప భానుచందర్



మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట:నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర మల్లన్న జాతరలో కుల వివక్షతో నిరుపేద రజక కుటుంబంపై జరిగిన దాడిలో పసిపాప మరణించడం అమానుషం అని దాడిని బహుజన్ సమాజ్ పార్టీ ఖండిస్తుంది అని బిఎస్పి చేగుంట మండల అధ్యక్షుడు టప్ప భానుచందర్ చేగుంట లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అన్నారు. ఇటువంటి ఘటన సభ్య సమాజానికి సిగ్గుచేటుఅని ఘటనకు పాల్పడ్డ వారిని వెంటనే కఠినంగా శిక్షించాలని బాధితులు తెలిపిన వివరాల ప్రకారం దాడికి కారణమైన నిందితులను తప్పించేందుకు నామమాత్రపు కేసులు పెట్టి రక్షించేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారుని పసి పాప మృతికి కారణమైన వారి పై బిఎన్ఎస్ 316, బిఎన్ఎస్ 316(3), జువెనైల్ జస్టిస్ యాక్ట్ 75 ప్రకారం కేసులు పెట్టి,నిందితుల పై చర్యలు తీసుకోవాలి అని కులవివక్షతో రజక కుటుంబం పై దాడి చేసి పసి బిడ్డ మృతికి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.

## చేగుంట లో దారుణం బంగారం వివాదం కారణంగా భార్యను గొంతు కోసిన భర్త?







చేగుంట ఫిబ్రవరి 22:మెదక్ జిల్లా చేగుంట పట్టణంలో శనివారం రాత్రి దారుణ ఘటన చోటుచేసుకుంది. బంగారం విషయంలో జరిగిన కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ భర్త తన భార్యను కత్తితో గొంతు కోసి హత్య చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనతో స్థానికంగా తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. చేగుంట ఎస్ ఐ చైతన్య కుమార్ రెడ్డి ,స్థానికుల, వివరాల ప్రకారం, ఆంధ్రప్రదేశ్ రాష్టం నెల్లూరు జిల్లాకు చెందిన కనుకుర్తి వరలక్ష్మి, కనుకుర్తి త్రిమూర్తి,వీరి చేగుంట పట్టణ కేంద్రం లో వెంకటేశ్వర ఆలయం సమీపంలో, పండ్ల వ్యాపారం చేసుకుంటూ జీవనం కొనసాగించేవారు, వీరి ఇద్దరి మధ్య గత కొంతకాలంగా బంగారం, డబ్బు విషయమై వివాదాలు కొనసాగుతూ ఉండేవి . ఈ క్రమంలో శనివారం రాత్రి ఇద్దరి మధ్య మళ్లీ వాగ్వాదం జరిగింది. ఆవేశానికి లోనైన భర్త త్రిమూర్తి ఇంట్లో ఉన్న కత్తితో భార్య కనుకుర్తి వరలక్ష్మి (36)పై దాడి చేసి ఇంట్లో ఉన్న డబ్బు బంగారంతో పరారయ్యాడు,. తీవ్ర గాయాల కారణంగా ఆమె అక్కడికక్కడే మృతి చెందింది, స్థానికుల సమాచారం మేరకు ఘటన విషయం తెలుసుకున్న వెంటనే రామాయంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట్ రాజా గౌడ్,చేగుంట ఎస్ ఐ చైతన్య కుమార్ రెడ్డి తమ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని, క్లోజ్ టీం ని రప్పించి ఆధారాలు సేకరించారు,. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.పోలీసులు కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడు డబ్బు, బంగారంతో, పరారయ్యాడు అతని కోసం గాలింపు చలన చేపట్టామని తెలిపారు,అసలు కారణాలు ఏమిటి? బంగారం వివాదమే ప్రధాన కారణమా? లేక మరే ఇతర కుటుంబ సమస్యలున్నాయా? అన్న దానిపై దర్యాప్ ప్రారంభించారు,. ఈ ఘటనతో చేగుంట పట్టణంలో భయాందోళనలు నెలకొన్నాయి. కుటుంబ కలహాలు ఇంత దారుణానికి దారి తీసిన ఘటనగా స్థానికులు చర్చించుకుంటున్నారు.

## బాధిత కుటుంబాన్ని ఓదార్చి,సహాయం అందించిన కాంగ్రెస్ నాయకులు...



మన ప్రజాప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం,చేర్యాల మండలం వీరన్నపేట గ్రామంలో ఇటీవల మరణించిన వల్లూరి యాదమ్మ కుటుంబాన్ని ఓదార్చి తమ వంతు సహాయంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజె మల్లేశం,మాజీ సర్పంచ్ కొండపాక బిక్షపతి,వీరన్న పేట గ్రామ శాఖ అధ్యక్షులు సుర్నా శ్రీకాంత్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెద్దింటి రాకేష్,ఒక క్వింటల్ బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో,కొండాపురం మధు, పోకలపరశురాములు,కొమ్ము శంకరయ్య,గూడెపు నరసయ్య,యూత్ కాంగ్రెస్ నాయకులు ఎలుసాని సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబ సభ్యులను పరామార్శించిన యువనాయలు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం :జనగామ నియోజకవర్గం, జనగామ మున్సిపల్ పదవ వార్డ్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ నీరటి రజిని తండ్రి మరియు యువజన కాంగ్రెస్ జనగాం జిల్లా అధ్యక్షులు బోనసి క్రాంతి,మామ నీరటి లింగం,అనారోగ్యంతో నిన్న మరణించడం జరిగింది. నేడు యువనాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి,మృతుడి స్వగ్రామం చేర్యాల మండలం కడవెరుగు గ్రామంలో భౌతికకాయానికి పూల మాల వేసి నివాళులు అర్పించి శోకసంద్రంలో వున్న వారి కుటుంబ సభ్యులను ఓదార్చడం జరిగింది. ప్రశాంత్ రెడ్డి వెంట యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాకేష్ బందిగ,చేర్యాల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్,మాజీ కౌన్సిలర్ పచ్చిమడ్ల సతీష్,సీనియర్ నాయకులు రాగుల శ్రీనివాస్ రెడ్డి,జనగామ నియోజకవర్గ సోషల్ మీడియా కో కన్వీనర్ తాటికొండ సదానందం, యువజన కాంగ్రెస్ నాయకులు అందె నాని బాబు,ఆరుట్ల వినీత్,భూమని బాలరాజు,మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,పాల్గొన్నారు

# కొమరవెల్లి మల్లన్నను దర్శించుకున్న మాజీ మంత్రి ఎమ్మెల్యే తలసాని

మన ప్రజా ప్రతినిధి దినపత్రిక, కొమురవెల్లి,జనగామ నియోజక వర్గం : జనగామ నియోజకవర్గం, కొమరవెల్లి పట్టణ కేంద్రంలోని శ్రీ మల్లికార్జున స్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న మాజీ మంత్రి,ఎమ్మెల్యే, తలసాని శ్రీనివాస్ యాదవ్.కుటుంబ సభ్యులతో కలసి శ్రీ మల్లికార్జున వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేసు కున్నారు.ఈ సందర్భంగా ఆలయ వర్గాలు స్వాగతం పలికాయి అనంతరం అర్చకులు వేద ఆశీర్వచనం మరియు స్వామివారి ప్రసాదం విశేష వస్త్రాలు వారికి అందించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి తలసాని, మీడియాతో మాటా డుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలోని ఆలయాలు అన్ని అభివృద్ధి చేశామని అన్నారు.అలాగే తాను మంత్రిగా ఉన్నప్పుడు సహచర మంత్రి హరీష్ రావుతో కలిసి కొమురవెల్లి ఆలయ అభివృద్ధికి కృషి చేశామని ఆ సమయంలో ఆలయ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేసి భక్తుల కోసం కాటేజీ నిర్మాణము,రోడ్లు,ఇతర పనులు,డేబై శాతం మేర పూర్తి చేశామని ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాల రెండు నెలల కాలంలో ఇంతవరకు ఎలాంటి అభివృద్ధి చేయలేదని ఇకనైనా ఆలయ అభివృద్ధి కోసం పాటుపడాలని తెలిపారు.కొమరవెల్లి గుడి ఆదాయాన్ని గుడి అభివృద్ధి కోసమే ఖర్చు చేయాలని, కొమురవెల్లి మల్లన్న ఆదాయం ప్రతి సంవత్సరం ఇరవై రెండు కోట్ల మేర వస్తుందని ఈ ఆదాయాన్ని గుడి అభివృద్ధి కోసం ఖర్చు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మల్లన్న దర్శనార్ధం లక్షలాదిగా భక్తులు వస్తున్నారని వారి అవసరాల కోసం అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని కోరారు.అలాగే మల్లన్న దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో వస్తున్నారని దానివల్ల ట్రాఫిక్ సమస్య ప్రధానంగా ఉన్నదని అందువలన మల్లన్న ఆలయానికి వచ్చే రోడ్లు వెడల్పు చేసి భక్తులకు ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చూడాలని అన్నారు.ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వాహణాధికార టి.వెంకటేష్,ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్,వారి వెంట ఉన్నారు







# దేవాదుల ప్రాజెక్టు సమీక్షలో పాల్గొన్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం:జనగామ నియోజక వర్గం,ములుగు జిల్లాలో ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఆధ్వ ర్యంలో దేవాదుల ప్రాజెక్టుపై ఆదివారం నిర్వహించిన రివ్యూ మీటింగ్‌లో జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ముఖ్య మంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు.అనంతరం ఎమ్మెల్యే పల్లా మీడియాతో మాట్లాడుతూ. వరంగల్ జిల్లా రైతాంగానికి మేలు చేసే విధంగా దేవాదుల ప్రాజెక్టును పూరి_స్థాయిలో పూర్తి చేయాలన్న ఉద్దేశంతోనే ఈ సమీక్ష సమావేశం నిర్వహించ బడింది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఈరోజు ప్రాజెక్టుపై సమీక్ష నిర్వహించడం అభినందనీయం.2002లో అప్పటి ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు హెలికాప్టర్‌లో వచ్చి ఈ ప్రాజెక్టుకు శంకుస్థా పన చేసిన విషయం అందరికీ తెలిసిందేనన్నారు.2004లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 2004 నుంచి 2014 వరకు పనులు జరిగి నలబై ఏడు వేల ఎకరాలకు నీరు అందింది.2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం నాటి ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్ రావు దేవాదుల ప్రాజె క్టును సమగ్రంగా పరిశీలించి మూడో దశ (ఫేజ్3) తీసుకువచ్చారు. 2014 నుంచి 2023 వరకు ఐదు లక్షల యాబై ఏడు వేల ఎకరాలకు నీరు అందించగలిగామని తెలిపారు.రామప్ప నుంచి ఉనికిచర్ల వరకు 49.5 కిలోమీటర్ల పొడవైన ప్రపంచంలోనే అతిపెద్ద టన్నెల్‌ను పూర్తి చేసి, దానికి రూ.1475 కోట్లు, మొత్తం ప్రాజెక్టుపై గత ప్రభుత్వం రూ.7800 కోట్లు ఖర్చు చేసింది.ఈ కృషి వల్ల ఇప్పటికే సుమారు మూడు లక్షల పదిహేడు వేల ఎకరాలకు నీరు అందుతోంది.మిగిలిన రెండు లక్షల నలబై వేల ఎకరాలకు నీరు రావా లంటే ఇంకా మూడు వేల ఎకరాల భూసేకరణ చేయాల్సి ఉందని చెప్పారు. గతంలో ముప్పైవేల ఎకరాల భూసేకరణ పూర్తయ్యింది.మొత్తం రెండు వేల కోట్ల నిధులు మంజూరు చేస్తే మిగిలిన భూములకు కూడా నీరు అందుతుంది.ప్రాజెక్టు పూర్తయితే జనగామ,స్టేషన్ ఘన్‌పూర్,పాలకుర్తి,వర్ధన్నపేట,భూపాలపల్లి నియోజకవర్గాలతో పాటు హుస్నాబాద్,సిద్ధిపేట జిల్లాల్లోని సుమారు ఇరవై వేల ఎకరాలకు కూడా సాగునీరు అందుతుందని స్పష్టం చేశారు.తుపాకులగూడెం వద్ద గ్రావిటీ కెనాల్ ఏర్పాటు చేస్తే ఆయా ప్రాంతాలకు తక్కువ ఖర్చుతో నీరు అందించ వచ్చు.దీనిపై ముఖ్యమంత్రికి పూర్తి నివేదిక ఇస్తాను.




# జనగామ నియోజకవర్గానికి దేవాదుల ప్రాజెక్ట్ ప్యాకేజీ ద్వారా పూర్తిస్థాయి సాగునీరు అందించాలి

మన ప్రజాప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం :జనగామ నియోజకవర్గం,జనగామ నియోజకవర్గంలోని దేవాదుల ప్రాజెక్ట్ ప్యాకేజీలో భాగంగా ఉన్న రిజర్వాయర్లను నింపి ఆయ కట్టుకు సాగునీరు అందించాల్సిందిగా జనగామ ఎమ్మె ల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి కోరుతూ ఆదివారం ములుగు జిల్లాలో దేవాదుల ప్రాజెక్టు పై ఏర్పాటు చేసిన రివ్యూ మీటింగ్ లో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి,నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి రిప్రజెంటేషన్ అందజేశారు.జనగామ నియోజకవర్గంలోని సాగునీటి వ్యవస్థ ప్రధానంగా దేవాదుల ప్రాజెక్ట్ ప్యాకేజీపై ఆధారపడి ఉంది.దేవాదులలో భాగంగా ఉన్న ధర్మసాగర్ రిజర్వాయర్ నుంచి గండిరామారం (నర్మెట్ట మండలం) రిజర్వా యర్‌కు నాలుగు మోటార్ల ద్వారా పంపింగ్ జరుగు తుంది.అక్కడి నుంచి కన్నెబోయినగూడెం, బొమ్మకూర్ రిజర్వాయర్లకు నీరు చేరుతుందని వివరించారు.అలాగే కన్నెబోయినగూడెం నుంచి లద్నూర్, తపాస్‌పల్లి రిజ ర్వాయర్లకు పంపింగ్ ద్వారా నీరు అందుతుందని చెప్పారు.ఈ రిజర్వాయర్ల నుంచి కాలువలు,చెరువుల ద్వారా నియోజకవర్గం మొత్తం సాగునీరు పొందుతుంది.ప్రస్తుతం ఉన్న వ్యవస్థను యథావిధిగా నడిపితే సుమారు ఎనబై శాతం ఆయకట్టుకు ఇబ్బందులు లేకుండా నీరు అందించవచ్చని తెలిపారు.అందుకోసం ఆపరేషన్ ఖర్చులు వెంటనే విడుదల చేయాలని,మోటార్ల రిపేర్లు త్వరగా పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.అలాగే మిగిలిపోయిన ఇరవై శాతం ఆయకట్టుకు నీరు అందా లంటే ఐదు వందల ముప్పై ఎకరాల భూసేకరణకు సంబంధించిన నిధులు, పిల్లకాలువల నిర్మాణానికి అవసరమైన నిధులు వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.తరిగొప్పుల మండలంలోని పదిహేను గ్రామాలకు నీరు అందించే లిఫ్ట్‌ను తక్షణమే పూర్తి చేయాలి.మల్లన్న సాగర్ నుంచి తపాస్‌పల్లి వరకు అర్ధాంతరంగా నిలిచి పోయిన కాలువ పనులను వెంటనే పునఃప్రారంభించా లని డిమాండ్ చేశారు.అనంతరం ఈ విషయాలపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించి కొద్ది మొత్తంలో నిధులు విడుదల చేసినా జనగామ నియోజకవర్గంలోని రైతాంగానికి పూర్తిస్థాయిలో సాగు నీరు అందుతుందని విజ్ఞప్తి చేశారు






# జిల్లాలో వారం పాటు "అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం

మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక సూర్యాపేట జిల్లా:సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంసిబ్బందికి ఆదేశాలు, ప్రణాళిక జారీ చేసిన జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ రోడ్డు ప్రమాదాల నిర్ములనే లక్ష్యం. జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ప్రజల ప్రాణ భద్రతను ప్రధానంగా దృష్టిలో ఉంచుకొని సోమవారం నుండి జిల్లాలో వారం రోజుల పాటు రెండవ దశ "అరైవ్ అలైవ్ రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ తెలిపినారు. రోడ్డు ప్రమాదాలను నిర్మూలించడం, ప్రతి ఒక్కరూ సురక్షితంగా గమ్యం చేరడం, ట్రాఫిక్ నియమాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు. ఈమేరకు సిబ్బందికి ఆదేశాలు, ప్రణాళిక జారీ చేయడం జరిగినది అన్నారు.దీనిలో భాగంగా జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృత ప్రచారం చేస్తాము, ప్రజలకు ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యతపై ప్రకటనలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది, హెల్మెట్ ధరించడం, సీట్‌బెల్ట్ వినియోగం, మితిమీరిన వేగం నివారణ, మద్యం సేవించి వాహనం నడపకూడదనే అంశాలపై ప్రతి

రో జు ఒ క




కార్యక్రమం నిర్వహించి ప్రజలను, విద్యార్థులను, యువతను, డ్రైవర్ లను చైతన్య కలిగిస్తం అన్నారు.ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తూ సురక్షితంగా ప్రయాణించాలి, "సురక్షితంగా వెళ్లి సురక్షితంగా చేరడం" ప్రతి పౌరుడి బాధ్యత అని తెలియ జేశారు.

# 60 సంవత్సరాల వృద్ధుడి మృతదేహాన్ని మార్చురీకి తరలించారు

మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:ఖమ్మం నగరంలోని రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని సరిత క్లినిక్ సెంటర్లో 24 గంటల పంపు వద్ద సుమారు 60 సంవత్సరాల వృద్ధుడు పడి చనిపోయి ఉన్నాడు ఇట్టి సమాచారాన్ని స్థానికులు 2 పట్టణ పోలీస్ వారికి సమాచారం ఇవ్వగా టూ టౌన్ పోలీస్ వారు వెంటనే స్పందించి మృతదేహం వద్దకు చేరుకొని మృతుడి వివరాలు విచారించగా మృతుడు ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లి గ్రామానికి చెందిన గజ్జల సదానందంగా సమాచారం సేకరించినారు కుటుంబ సభ్యులకు సమాచారం అందివ్వగా ఈలోగా పోలీసు వారు మృతదేహాన్ని మార్చురీకి తరలించుట కొరకు అన్నం ఫౌండేషన్ కి సమాచారం ఇవ్వగా వెంటనే స్పందించిన అన్నం పౌండేషన్ మృతదేహం వద్దకు చేరుకొని పోలీసులు, డాక్టర్ రాజశేఖర్ గౌడ్ సమక్షంలో మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలకు తరలించి వైద్య పరీక్షలు చేయించగా అప్పటికే మృతి చెందినాడని వైద్యులు ధ్రువీకరించినారు అమృత దేహంపై ఎలాంటి అనుమానం లేదు సహజ మరణంగా భావించిన కుటుంబ సభ్యులు లిఖితపూర్వకంగా పోలీసువారికి అంగీకార పత్రాన్ని రాసి ఇవ్వగా మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు టూ టౌన్ పోలీస్ వారు కుటుంబ సభ్యులకి మృతదేహాన్ని అప్పగించినారు మృతదేహాన్ని అన్నం పౌండేషన్ మృతుడి స్వస్థలమైన మద్దులపల్లికి చేర్చి అప్పగించడం జరిగినది ఈ కార్యక్రమంలో అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం





శ్రీనివాసరావు తో పాటు డాక్టర్ రాజశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# ఏపీలో దారుణం ఐదేళ్ల చిన్నారిపై అత్యాచార యత్నం

తూర్పుగోదావరి, ఫిబ్రవరి 22 (మనప్రజాప్రతినిధి): ఆంధ్రప్రదేశ్‌లో మరో దారుణ ఘటన వెలుగుచూసింది. ఐదేళ్ల చిన్నారిపై 70 ఏళ్ల వృద్ధుడు అత్యాచార యత్నానికి పాల్పడిన సంఘటన తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లి మండలం యాదవోలు గ్రామంలో చోటుచేసుకుంది. ఈ ఘటన స్థానికంగా తీవ్ర ఆగ్రహాన్ని రేకెత్తించింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గోపాలపురం మండలం గోపవరం గ్రామానికి చెందిన నేకూరి ఎలీసా అనే వృద్ధుడు ఒక రైతు వద్ద పొగాకు బ్యారెన్‌లో క్యూరింగ్ పనుల కోసం వచ్చాడు. సాయంత్రం సమయంలో బ్యారెన్ సమీపంలో ఆడుకుంటున్న ఐదేళ్ల బాలికను ఒంటరిగా చూసి అత్యాచారయత్నానికి పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. బాలిక ఏడుపు వినిపించడంతో సమీపంలో ఉన్న స్థానికులు అక్కడికి చేరుకుని ఘటనను అడ్డుకున్నారు. వెంటనే బాలికను రక్షించి గోపాలపురం సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. వైద్య పరీక్షల కోసం బాలికను ఆసుపత్రిలో చేర్పించినట్లు సమాచారం. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. బాలికకు అవసరమైన వైద్య సహాయం, మానసిక పరిరక్షణ కల్పిస్తున్నామని పోలీసులు తెలిపారు.



# ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులను చేపట్టాలి

మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఏదులాపురం మున్సిపాలిటీనీ ఆదర్శంగా తీర్చిదిద్దాలి ఏదులాపురం మున్సిపల్ పాలకవర్గం సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులను చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదివారం ఏదులాపురం మున్సిపాలిటీలో నూతనంగా ఎన్నికైన పాలకవర్గం, మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్ లకు నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు. మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూలి ఏదులాపురం మున్సిపాలిటీ కి నూతనంగా చైర్ పర్సన్ గా ఎంపికైన అనిత, వైస్ చైర్మన్ నవీన్, నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్ లకు అభినందనలు తెలిపారు. ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ ముగిసిందని, ఎన్నికల వరకే రాజకీయాలు ఉంటాయని, ఎన్నికల తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీల అమలు, అభివృద్ధి కార్యక్రమాలపై మాత్రమే దృష్టి సారించాలని అన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీ చాలా విశాలంగా ఉంటుందని, ఇక్కడ ఓపెన్ ప్లేస్ చాలా ఉన్నదని, అనేక మౌళిక వసతుల కల్పన అవసరం ఉందని అన్నారు. రాష్ట్రంలో ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా ఏదులాపురంను అభివృద్ధి చేయడం జరుగుతుందని అన్నారు. ప్రతి కౌన్సిలర్ రోజు ఉదయం వార్డు పరిధిలో పర్యటిస్తూ జరిగే పారిశుద్ధ్య పనులను, అభివృద్ధి పనులు పర్యవేక్షించాలని మంత్రి



సూచించారు. ప్రతి పని డబ్బుతోనే జరగదని మన పని తీరు ఆధారంగా అనేక మంచి కార్యక్రమాలు అమలు చేయవచ్చని తెలిపారు. వారానికి కనీసం ఐదు రోజులు రెండు గంటల పాటు వార్డులో సమయం గడపాలని అన్నారు. 15 రోజులలో మరొక సమావేశం నిర్వహించి విడతల వారీగా ఎటువంటి అభివృద్ధి పనులు చేపట్టాలి అనే అంశంపై సమావేశం నిర్వహిస్తామని అన్నారు.మున్సిపాలిటీలో క్షేత్రస్థాయి పర్యటనలు ఓపెన్ ప్లాట్లలో నీరు నిలవడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడడం గమనించామని, నాలాల ఆక్రమణల తొలగింపు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజా జీవితంలో మనకు వచ్చిన అవకాశాన్ని పేదలకు మంచి చేసేందుకు వినియోగించాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ బాబు, ఏదులాపురం మునిసిపల్ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ మునవర్ అలీ, మునిసిపల్ కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కుటుంబాలపై జరుగుతున్న అఘాయిత్యాలపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలి...

## బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనంజయ నాయుడు డిమాండ్



హైదరాబాద్ :(మన ప్రజాప్రతిని దినపత్రిక) నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర గ్రామంలో రజక కుటుంబానికి చెందిన చిన్నారని బలి తీసుకున్న వారిపై హత్య కేసు నమోదు చేసి వారిని కఠినంగా శిక్షించాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు రజక వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి కృష్ణ డిమాండ్ చేశారు ఆదివారం నాడు వారు హైదరాబాదులోని హిమాయత్ నగర్ లో గల బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యాలయంలో మాట్లాడుతూ... నాగర్ కర్నూలు జిల్లా కొమ్మెరలో మానవత్వం మంట కలిసి పోయిందని కేవలం రజక కులంలో పుట్టినశీ దువల్లనే చంద్రకళ కుటుంబాన్ని దైవదర్శనం చేసుకోకుండా అడ్డుకొని తమ మాటే ఈ గ్రామంలో వేదవాక్కు అని తమకు అడ్డు చెప్పిన వారు ఎంతటి వారైనా ఏ కులం వారైనా మట్టి కొట్టుకుపోవాల్సిందేనని మట్టిలో కలిసిపోవాల్సిందేనని అహంకారంతో నానా బూతులు తిడుతూ గ్రామ సర్పంచి తుకారామిరెడ్డి అత్యంత నీచంగా క్రూరంగా ప్రవర్తించి ఇంటిల్లి పాదిని బూతులు తిడుతూ పసిపిల్లను చూసైనా వదిలివేయమన్నందుకు ఆ పసిపిల్ల ప్రాణాలు తీసిన ఉంద్యాల శ్రీనివాసరెడ్డి ఉపేందర్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి సతీష్ రెడ్డి లను అరెస్టు చేయకుండా కాలయాప చేస్తున్న పోలీస్ అధికారుల పైన రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేకంగా ఆరా తీయించి రాష్ట్ర ముఖ్యమంత్రి గానే కాకుండా హోంశాఖ బాధ్యత కూడా నిర్వహిస్తున్నందున తగు విధంగా స్పందించి ఆ చిన్నారి కుటుంబానికి న్యాయం చేయాలని ఇటీవల కాలంలో తెలంగాణ రాష్ట్రంలో పోలీసులు విపరీతంగా ప్రవర్తిస్తున్నారని సూర్యాపేట జిల్లా చిలుకూరులో దళిత యువకుడు కర్ల రాజేశ్ ను లాకప్ డెత్ చేసిన వారిపై ఎలాంటి చర్యలు లేకపోవడం వలనే పోలీసులు పెచ్చు మీరిపోతున్నారు అనే విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం గమనంలోకి తీసుకోవాలని ఆయన కోరారు తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ బీసీ కులాలు దైవ దర్శనం చేసుకోకూడదు అని ఏమైనా జీవో తెచ్చారా అని, ఒక సాధారణ సర్పంచికి అంత ధైర్యం ఎక్కడి నుంచి వచ్చిందని అతని ధైర్యశీ వెనక ఎవరున్నారని... అధికారం ఉన్నదనా లేక అగ్రవర్ణ కులంలో పుట్టాను అనా ఏమి చూసుకుని అతను అంత విచ్చలవిడిగా ప్రవర్తించారని అందుకు సహకరిస్తున్న పోలీసులు పై ప్రభుత్వ ఎలాంటి చర్యలు తీసుకుంటుందో తక్షణమే ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు వారి వెంట మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ధీటి నరసయ్య ఉన్నారు

# నెల్లిమర్లలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

నెల్లిమర్ల, ఫిబ్రవరి 22 (మనప్రజాప్రతినిధి): పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ఆపదలో ఉన్న కుటుంబాలకు కొండంత అండగా నిలుస్తోందని తెలిపారు. నెల్లిమర్ల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన పలువురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆమె పంపిణీ చేశారు. అనారోగ్య కారణాలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులకు ప్రభుత్వం మంజూరు చేసిన ఆర్థిక సహాయాన్ని అందజేయడం సంతోషంగా ఉందన్నారు. పూసపాటిరేగ, భోగాపురం, నెల్లిమర్ల మండలాలకు చెందిన లబ్ధిదారులకు వివిధ ఆసుపత్రుల్లో చికిత్స నిమిత్తం లక్షల రూపాయల సహాయాన్ని అందజేశారు. విశాఖపట్నం, విజయనగరం తదితర ప్రాంతాల్లో చికిత్స పొందుతున్న బాధితులకు ఈ సహాయం అందించబడింది. చికిత్స ఖర్చుల భారంతో ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి పెద్ద ఉపశమనం కలిగిస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యం, సంక్షేమం విషయంలో ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. కష్ట కాలంలో ఆర్థిక సహాయం అందించినందుకు ఎమ్మెల్యేకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.



# నీటి హక్కులో రాజీలేదు

**- గోదావరి జలాలపై అసెంబ్లీలో చర్చిస్తాం**

**- తెలంగాణ నీటి హక్కుల విషయంలో రాజీ లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం**

**- దేవాదుల ఎత్తిపోతల పథకంపై స్థల పరిశీలన, సమగ్ర సమీక్ష**

**- రెండేళ్లలో పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి లక్ష్యం**



ములుగు, ఫిబ్రవరి 22 (మనప్రజాప్రతినిధి): గోదావరి నదీ జలాల వినియోగం, వాటిపై తలెత్తిన వివాదాలు, ప్రాజెక్టుల నిర్మాణం వంటి అన్ని అంశాలపై శాసనసభ బడ్జెట్ సమావేశాల్లో సమగ్రంగా ఒకరోజు చర్చ నిర్వహిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. గోదావరి, కృష్ణా జలాల్లో తెలంగాణ హక్కులను ఎట్టి పరిస్థితుల్లోనూ కాపాడుతామని పునరుద్ఘాటించారు. నీటి హక్కుల విషయంలో అనవసర గందరగోళం సృష్టించవద్దని సూచించారు. ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని జె.చొక్కారావు దేవాదుల ఎత్తిపోతల పథకం పంప్ హౌస్‌ను ముఖ్యమంత్రి స్వయంగా పరిశీలించారు. ఇంజనీర్లతో మాట్లాడి ప్రాజెక్టు పురోగతిపై వివరాలు తెలుసుకున్నారు. దేవాదుల ఇంటేక్ పాయింట్ వద్ద మోటార్లను పరిశీలించిన అనంతరం మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు. ప్రాజెక్టులను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయడానికి నిధుల



సమీకరణపై ప్రభుత్వం దృష్టి సారించినట్లు తెలిపారు. నీటి వివాదాల విషయంలో మొదట రెండు రాష్ట్రాల మధ్య చర్చలు కొనసాగుతున్నాయని, అవసరమైతే కేంద్ర ప్రభుత్వం, నదీ పరిపాలన బోర్డులు, ట్రిబ్యునళ్లు, సుప్రీంకోర్టు వరకు వెళ్లేందుకు సిద్ధమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. నికర, మిగులు, వరద జలాలపై తెలంగాణ హక్కులను కాపాడుకుంటామని తెలిపారు. గత పదేళ్లలో ప్రాజెక్టుల నిర్లక్ష్యం వల్ల నష్టపోయామని, ఇకపై అలాంటి పరిస్థితి రానివ్వబోమని అన్నారు. రాష్ట్రంపై అప్పుల భారం ఉన్నప్పటికీ వచ్చే రెండేళ్లలో పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వెల్లడించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు చెందిన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు తెలంగాణ ప్రజల ఆస్తి అని, వాటిని పునరుద్ధరించి ప్రజలకు ఉపయోగపడేలా చేస్తామని చెప్పారు. గోదావరి ప్రాజెక్టులను పూర్తి చేసి ఉత్తర తెలంగాణను సస్యశ్యామలం చేయడమే ప్రభుత్వ సంకల్పమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు

# బొగ్గుల శ్రీనివాస్ హత్య కేసును ఛేదించిన కూసుమంచి పోలీసులు

మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:రూరల్ ఏసిపి కార్యాలయం ఖమ్మంరచయిత, యూ ట్యూబర్ బొగ్గుల శ్రీనివాస్ హత్య కేసును ఖమ్మం జిల్లా కూసుమంచి పోలీసులు ఛేదించారు. శ్రీనివాస్ హత్యకు దారి తీసిన పరిస్థితులను, పరిణామాలను ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి ఆదివారం మీడియాకు వెల్లడించారు. ఆర్థిక లావాదేవీల వివాదమే శ్రీనివాస్ దారుణ హత్యకు దారి తీసినట్లు చెప్పారు. అశ్వరావుపేటకు చెందిన సుపారీ ముఠా శ్రీనివాస్ ను కత్తులతో పొడిచి, ఇనుప రాడ్లతో కొట్టి చంపినట్లు ఏసీపీ తెలిపారు. ఈ హత్యోదంతానికి, పవన్ కళ్యాణ్ పై శ్రీనివాస్ రాసిన పుస్తకానికి ఎటువంటి సంబంధం లేదన్నారు. ఏసీపి తిరుపతిరెడ్డి కథనం ప్రకారం.. బొగ్గుల శ్రీనివాస్ హత్యకు దారి తీసిన పూర్తి వివరాల్లోకి వెడితే..బొగ్గుల శ్రీనివాస్ హైదరాబాద్ లో నివసిస్తూ యూ ట్యూబర్ గా, రచయితగా ప్రాచుర్యం పొందాడు. యూట్యూబ్, ఇన్ స్టాగ్రామ్ లలో వీడియోలు చేస్తుండేవాడు. శ్రీనివాస్ తో పాటు మేకల వేణుమాధవ్ రెడ్డి అనే వ్యక్తి సిల్వర్ జూబ్లీ కాలేజీలో చదువుకున్నారు. కళాశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి హాజరైన సందర్భంలో ఒకరికొకరు పరిచయం అయ్యారు. బొగ్గుల శ్రీనివాస్ కు బొగ్గుల బిబి క్యూ పేరుతో జిఎస్టి లైసెన్స్ ఉండగా, వేణుమాధవ్ రెడ్డి 'మేకా ప్రాజెక్ట్స్' పేరుతో ఓ కంపెనీని స్థాపించి సబ్ కాంట్రాక్టర్ గా పనిచేస్తున్నాడు.బొగ్గుల శ్రీనివాస్ హైదరాబాద్ లో నివసిస్తూ యూ ట్యూబర్ గా, రచయితగా ప్రాచుర్యం పొందాడు. యూట్యూబ్, ఇన్ స్టాగ్రామ్ లలో వీడియోలు చేస్తుండేవాడు. శ్రీనివాస్ తో పాటు మేకల వేణుమాధవ్ రెడ్డి అనే వ్యక్తి సిల్వర్ జూబ్లీ కాలేజీలో చదువుకున్నారు. కళాశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి హాజరైన సందర్భంలో ఒకరికొకరు పరిచయం అయ్యారు. బొగ్గుల శ్రీనివాస్ కు బొగ్గుల బిబిక్యూ పేరుతో జిఎస్టి లైసెన్స్ ఉండగా, వేణుమాధవ్ రెడ్డి 'మేకా ప్రాజెక్ట్స్' పేరుతో ఓ కంపెనీని స్థాపించి సబ్ కాంట్రాక్టర్ గా పనిచేస్తున్నాడు.అయితే ఇందుకు రూ. కోటి పైనే జీఎస్టీ జరిమానా చెల్లించాల్సిన పరిస్థితుల కారణంగా శ్రీనివాస్, వేణుమాధవ్ రెడ్డిల మధ్య తీవ్ర విభేదాలు, వివాదాలు తలెత్తాయి. ఆర్థిక ఒత్తిడికి బొగ్గుల బిబిక్యూ కంపెనీ జీఎస్టీ లైసెన్స్ తిరిగి యాక్టివేట్ చేయించడం, కోటి రూపాయల జరిమానా భారం తదితర అంశాలు తోడవడంతో వేణుమాధవ్ రెడ్డి మదిలో హత్య యోచన మెదిలింది. ఈమేరకు కుట్ర పన్నిన వేణుమాధవ్ రెడ్డి అశ్వారావుపేటకు చెందిన పోకల కోటేశ్వర్ రావును, షేక్ అబ్దుల్ హఫీజ్ ను, మహ్మద్ అజ్మత్ ఆలీ ఖాన్ తో కలిసి శ్రీనివాస్ హత్యకు కుట్ర పన్నాడు.కుట్ర అమలులో భాగంగా పోకల వెంకటేశ్వర్ రావు, అబ్దుల్ హఫీజ్, ఆజ్మత్ ఆలీఖాన్ ముఠాకు .యాభై లక్షల మొత్తాన్ని వేణుమాధవ్ రెడ్డి సుపారీగా చెల్లించాడు. చెల్లించాల్సిన డబ్బును ఇస్తామంటూ ఈనెల 13వ తేదీన రాత్రి శ్రీనివాస్ ను ఆయా ముఠాతోపాటు వేణుమాధవ్ రెడ్డి నమ్మించారు. డబ్బుకోసం విజయవాడకు వెడదామని చెప్పి శ్రీనివాస్ ను కారులో తీసుకువెళ్లారు. ఆ మరుసటి రోజు 14వ తేదీన తెల్లవారుజామున నకిరేకల్ నుంచి జనగామ వైపునకు వెళ్లే దారిలో నిర్మానుష్య ప్రదేశంలో నిందితులు కత్తులు, ఐరన్ రాడ్లతో శ్రీనివాస్ తలపై కొట్టి, పొడిచి దారుణంగా హత్య చేశారు.శ్రీనివాస్ ను ఈ విధంగా చంపిన తర్వాత రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించేందుకు పథక రచన చేశారు. ఇందులో భాగంగానే మృతదేహాన్ని కారులో తీసుకుని పాలేరు రిజర్వాయర్ లోకి





పడేసి, అదుపుతప్పిన కారు ప్రమాద ఘటనగా నమ్మించేయత్నం చేశారు. అయితే మొత్తం ఘటనలో ట్విస్ట్ ఏమిటంటే.. కారును రిజర్వాయర్ లోకి తోసేసి ప్రమాదంగా చిత్రీకరించేందుకు ప్రయత్నించిన సుపారీ ముఠా మాత్రం పోలీసుల దర్యాప్తు నుంచి తప్పించుకోలేకపోవడం.కాగా ఈ కేసును విజయవంతంగా దర్యాప్తు జరిపిన కూసుమంచి సీఐ సంజీవ్, కూసుమంచి, నేలకొండపల్లి, తిరుమలాయపాలెం ఎస్సై నాగరాజు, సంతోష్, జగదీష్, ప్రొబేషనరీ ఎస్సై దివ్యలను ఏసీపీ తిరుపతిరెడ్డి అభినందించారు. అదేవిధంగా ఈ కేసులో సహకరించిన శ్రీకాంత్, సతీష్, వినయ్, ఉదయ్, పూర్ణచందర్ రావు, శ్రీశైలం, శ్రీలత, సయ్యద్, శోభన్, సీతారాములు, హోంగార్డు రాంబాబును ఏసీపీ ప్రశంసించారు. నాలుగు టీంలుగా దర్యాప్తును విజయవంతంగా పూర్తిచేసి, నిందితులను అరెస్ట్ చేసిన ఆయా అధికారులకు, సిబ్బందికి రివార్డులను కూడా ఏసీపీ అందించారు.

# ఏపీలో దారుణం....
# ఐదేళ్ల చిన్నారిపై అత్యాచార యత్నం

**- తూర్పుగోదావరి జిల్లా యాదవోలు గ్రామంలో ఘటన**

**- నిందితుడిపై కేసు నమోదు**

తూర్పుగోదావరి, ఫిబ్రవరి 22 (మనప్రజాప్రతినిధి): ఆంధ్రప్రదేశ్‌లో మరో దారుణ ఘటన వెలుగుచూసింది. ఐదేళ్ల చిన్నారిపై 70 ఏళ్ల వృద్ధుడు అత్యాచార యత్నానికి పాల్పడిన సంఘటన తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లి మండలం యాదవోలు గ్రామంలో చోటుచేసుకుంది. ఈ ఘటన స్థానికంగా తీవ్ర ఆగ్రహాన్ని రేకెత్తించింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గోపాలపురం మండలం గోపవరం గ్రామానికి చెందిన నేకూరి ఎలీసా అనే వృద్ధుడు ఒక రైతు వద్ద పొగాకు బ్యారెన్‌లో క్యూరింగ్ పనుల కోసం వచ్చాడు. సాయంత్రం సమయంలో బ్యారెన్ సమీపంలో ఆడుకుంటున్న ఐదేళ్ల బాలికను ఒంటరిగా చూసి అత్యాచారయత్నానికి పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. బాలిక ఏడుపు వినిపించడంతో సమీపంలో ఉన్న స్థానికులు అక్కడికి చేరుకుని ఘటనను అడ్డుకున్నారు. వెంటనే బాలికను రక్షించి గోపాలపురం సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. వైద్య పరీక్షల కోసం బాలికను ఆసుపత్రిలో చేర్పించినట్లు సమాచారం. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. బాలికకు అవసరమైన వైద్య సహాయం, మానసిక పరిరక్షణ కల్పిస్తున్నామని పోలీసులు తెలిపారు.

# కొచ్చిలో సమగ్ర సిబ్బంది నివాస సముదాయం ప్రారంభం

కొచ్చి, ఫిబ్రవరి 22 (మనప్రజా శ్రీప్రతినిధి): కేంద్ర పారిశ్రామిక భద్రతా దళ మహానిర్దేశకుడు ప్రవీర్ రంజన్ కొచ్చిలో విమానాశ్రయ భద్రతా విభాగం వద్ద నిర్మించిన సమగ్ర సిబ్బంది నివాస సముదాయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దళానికి చెందిన ఉన్నతాధికారులు, విమానాశ్రయ నిర్వహణ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు. ఐదు దశాంశం ఇరవై ఆరు ఎకరాల విస్తీర్ణంలో నిర్మించిన ఈ సముదాయం సుమారు ఒక లక్ష పది వేల చదరపు అడుగుల నిర్మాణంతో రూపొందించబడింది. సౌరశక్తి వినియోగంతో పాటు విస్తృత వృక్షారోపణ చేపట్టి పర్యావరణ హితంగా ప్రాంగణాన్ని అభివృద్ధి చేశారు. ఒకే ప్రదేశంలో ఆరు వందల యాభై ఐదు మంది సిబ్బందికి వసతి కల్పించే విధంగా అన్ని ఆధునిక సదుపాయాలు ఏర్పాటు చేశారు. సిబ్బంది సంక్షేమం, మౌలిక వసతుల బలోపేతం, భద్రతా సిద్ధత పెంపు లక్ష్యంగా ఈ ప్రాజెక్టు నిర్మించబడినట్లు అధికారులు తెలిపారు. మెరుగైన నివాస వసతులతో దళ సిబ్బంది మరింత సమర్థవంతంగా విధులు నిర్వర్తించగలరని పేర్కొన్నారు. దేశ భద్రతలో కీలక పాత్ర పోషిస్తున్న కేంద్ర పారిశ్రామిక భద్రతా దళానికి ఈ సమగ్ర నివాస సముదాయం ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది.



